GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 29-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## హైదరాబాద్‌లో మొదలైన వాన.. రహదారులు జలమయం..!

హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురుస్తున్నది. పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, పారడైజ్, బేగంపేట ప్రాంతాల్లో వర్షం పడుతున్నది. మారేడుపల్లి, చిలుకలగూడ, సీతాఫల్‌మండి, తార్నాక, ఓయూ క్యాంపస్, లాలాపేట, హబ్సీగూడ, నాచారం, మల్లాపూర్, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్, కవాడీగూడ, దోమలగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పుర, సైదాబాద్, చంపాపేట్, సరూర్‌నగర్, కర్మఘాట్, సంతోష్‌నగర్, నారాయణగూడ, ట్యాంక్‌బండ్‌తో పాటు పలు ప్రాంతాల్లో వాన పడుతున్నది. వర్షం కారణంగా రహదారులు జలమయమయ్యాయి. ఇదిలా ఉండగా.. ఇవాళ హైదరాబాద్ నగరంతో పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రాబోయే గంట వ్యవధిలో నగరంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

## ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు అంతేనా?

- ఆధారాలతో ఫోన్లో ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యమేనా?
- ఓ సూపర్ మార్కెట్ నిర్వాహకుని ధైర్యం అదేనా?
- కాలం చెల్లిన తినుబండారాలు అమ్మిన స్పందించరా!
- చిన్నారులు, ప్రజల ప్రాణాలు అంటే పట్టింపు ఉండదా!
- గత నెల 27న ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన వైనం
- నేటికీ విచారణకు రాని అధికారులు?
- ఇల్లందుపై ఫుడ్ సేఫ్టీ అధికారులకు అమితమైన ప్రేమ ఎందుకో?
- గత కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్న తంతు ఇదేనా!
- జిల్లా కలెక్టర్ సారూ దృష్టి సారించాలని పలువురి వేడుకలు








మిగతా 2లో

# సింగరేణి జాబ్ మేళాలతో 23,650 మందికి ఉద్యోగాలు!

- విజయవంతంగా మెగా జాబ్ మేళా కార్యక్రమాలు
- ప్రభుత్వ చొరవకు యువత హర్షం
- పాల్గొన్న 66,965 మంది నిరుద్యోగ యువత
- ఒక ఉత్సవంగా, ఉత్సాహంగా కొనసాగుతున్న జాబ్ మేళాలు





## అక్రమ షెడ్డు నిర్మాణాలు ఆపేది ఎవరు?

**నిబంధనలకు విరుద్ధంగా షెడ్డులు నిర్మిస్తున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోవట్లేదు.**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి పారిశ్రామిక వాడలో అక్రమ షెడ్డు నిర్మాణాలు యదేచ్చగా కొనసాగుతున్నాయి. పేద ప్రజలు చిన్న గూడూను నిర్మించుకుంటే ఆగ మేఘాల మీద కూల్చివేతలు చేపడుతున్న అధికారులు పారిశ్రామిక వాడలోని అక్రమ షెడ్డు నిర్మాణాలను ఎందుకు ఉపేక్షిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. షెడ్డు నిర్మాణాలపై పలు దఫాలుగా ఫిర్యాదులు చేసినప్పటికీ మునిసిపల్ అధికారులు, ఐలా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎలాంటి నియమనిబంధనలు పాటించకుండా షెడ్డు నిర్మాణాలు చేపట్టి అధికారులకు సవాలు విసురుతున్న పారిశ్రామికవేత్తలను అధికారులు చూసీచూడనట్లుగా వదిలేయడం వెనుక మర్మం ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల వెన్నుదన్నుతోనే ఈ నిర్మాణాలు జరుగుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ షెడ్డు నిర్మాణాలను అడ్డుకోవాలని నిర్మాణాలు పూర్తి చేసుకున్న షెడ్ లను తక్షణమే తొలగించి అధికారులు చిత్తశుద్ధి చాటుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జనన బరువు ఆధారంగా శిశు మరణాల విశ్లేషణ చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**

ఆదిలాబాద్ జిల్లాలో నవజాత శిశు మరణాలను తగ్గించే దిశ గా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధి కారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం క లెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఆరోగ్య శాఖ, వైద్యాధి కారులతో సమావేశం నిర్వహిం చారు. బిబి నగర్ ఎయిమ్స్ ప్రొఫెసర్ తనిగై నాధన్ జిల్లాలో గత నెలలో నమోదైన శిశు మ రణాల గణాంకాలు, జనన బ రువు ప్రకారం విభజన, సంబం ధిత గ్రామాలు, తల్లుల ఆరోగ్య వివరాలు, తీసుకున్న చర్యలు తదితర అంశాలను వివరిం చారు. అనంతరం కలెక్టర్ మా ట్లాడుతూ, ప్రభుత్వ ఆసుప త్రులలో పట్టణ, గ్రామీణ ప్రాం తాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశిం చారు. జిల్లాలో నమోదైన నవ జాత శిశు మరణాలపై సమ గ్రంగా విశ్లేషణ చేయాలని సూ చించారు. ఐసిఎంఆర్ సంకల్ప్ లో భాగంగా నవజాత శిశువు ల మరణాల సంఖ్య 10 కంటే తక్కువ రావాలని, ముఖ్యంగా జనన బరువు ఆధారంగా శిశు మరణాల సంఖ్యను విభజించి కారణాలను గుర్తించాలని సూ చించారు. తల్లుల పోషకాహా రం లోపం, గర్భధారణ సమ యంలో వైద్య పరీక్షలు చేయిం చుకోకపోవడం, అనారోగ్య పరి స్థితుల్లో సమయానికి వైద్య సే వలు అందకపోవడం వంటి కా రణాల వల్ల తక్కువ బరువు తో పుట్టిన శిశువుల సంఖ్య పెరుగుతోందని అన్నారు.వైద్య, శిశు సంక్షేమ శాఖలు సమన్వ యంతో ముందస్తు జాగ్రత్త చ ర్యలు తీసుకోవాలని సూచిం చారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరు అంతేనా?

**ఇల్లందు, అక్టోబర్(క్రైమ్ మిర్రర్):** ఇల్లందుపై ఫుడ్ సేఫ్టీ అధికారుల తిరుపట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా హెూటల్స్, రెస్టారెంట్స్, బేకరీలు, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్ లు, సినిమా థియేటర్లలోని కాంటీన్స్ లలో అమ్మే వస్తువులు, తినుబండారాలు నాణ్యతతో ఉన్నాయా.. కాలం చెల్లినవా.. సరైన వాటిని వినియోగిస్తున్నారా అని తనిఖీలు చేయాల్సిన బాధ్యత ఫుడ్ సేఫ్టీ విభాగానికి ఉంటుంది. కానీ ఇల్లందులో సుమారుగా 10 ఏళ్లకు పైగా సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు హెూటల్స్, రెస్టారెంట్స్, బేకరీలు, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్ లు, సినిమా థియేటర్లలోని కాంటీన్స్ లలో సాధారణ తనిఖీలు చేసి ఒక్కటంటే ఒక్క కేసు నమోదు చేయడం కానీ, కనీసం జరిమానా విధించిన దాఖలాలు లేవని ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ ఎవరైనా ఆయా హెూటల్స్, రెస్టారెంట్స్, బేకరీలు, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్ లు, సినిమా థియేటర్లలోని కాంటీన్స్ లలో కాలం చెల్లిన తినుబండారాలు, వస్తువులను అమ్మినట్లు ఆధారాలతో సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులకు బాధితులు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేస్తే, ఈ షాపు మీద ఫిర్యాదు చేస్తున్నారని అడిగి తెలుసుకొని ఆగ మేఘాల మీద సదరు షాపు నిర్వాహకులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన వారి వివరాలు చెప్పడం జరుగుతుందని సమాచారం. సాధారణంగా ప్రభుత్వ శాఖ అధికారులకు ఎవరిపైన ఫిర్యాదు చేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది. ఆ అధికారి నిర్వాహకుడికి ఫోన్ చేసి చెప్పడంతో వారికి ధైర్యంతో ఎవరు తమ వద్దకు రారని.. తనిఖీలు చేరనే ధీమాలో ఇలా వ్యవరిస్తున్నట్లు సమాచారం. వందలసార్లు అధికారులకు ఫోన్ చేసినా గాని ఏదో మొక్కుబడిగా వస్తామని విచారణ చేస్తామని చర్యలు తీసుకుంటామని మాటలు చెప్పడం తప్ప ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదని ఆ శాఖ అధికారులపై అపవాదు లేకపోలేదు.. అన్ని ఆధారాలతో సహా ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేసినా గాని విచారణకు రాకపోవడం పైగా రేపు... బాబు అని కాలయాపన చేయడం వల్లనే సదరు సూపర్ మార్కెట్ అంత ధైర్యం అని స్పష్టమవుతుందని పలువురు పేర్కొంటున్నారు. గతంలో ప్రధాన రోడ్డు వెంబడి ఆర్సీఎం చర్చి సమీపంలో గల సూపర్ మార్కెట్లో పలుమార్లు కాలం చెల్లిన తిరుబండారాలు, వస్తువులు అమ్మినప్పటికీ అధికారులకు ఫిర్యాదు చేసిన విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఆ సూపర్ మార్కెట్లో తినుబండారాలు వస్తువులు కాలం చెల్లినవే విక్రయాలు జరుపుతున్నప్పటికీ వాటిని తిని చిన్నారులు ప్రజలకు ఏమైనా అనారోగ్య సమస్యలు వచ్చినా కానీ నిర్వాహకులు, సామూహిత ఫుడ్స్ అధికారులు ఇలా నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తారా అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇదే కోవాలో గత నెల 27న ప్రధాన రోడ్డు వెంబడి ఆర్సీఎం చర్చి వద్ద గల ఓ సూపర్ మార్కెట్లో కాలం చెల్లిన తిరుబండారాలను విక్రయించినట్లు పూర్తి ఆధారాలతో సంబంధిత ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారికి వాట్సఅప్ చేసి బాధితుడు ఫోన్లో విషయం చెప్పి వారిని దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సదరు అధికారి గత నెల 29, 30 తేదీలలో విచారణకు వస్తానని స్థిరపడంతేదీలలో విచారణకు వస్తానని తెలపడం జరిగిందని బాధితుడు పేర్కొన్నారు. పైగా ఆ సూపర్ మార్కెట్ నిర్వాహకుడు మాత్రం కాలం చెల్లిని వస్తువులు తినుబండారులను విక్రయించడం తమ తప్పు కాదని దానిని ఎంతలా పట్టించుకోవాల్సిన అవసరం .

## సింగరేణి జాబ్ మేళాలతో 23,650 మందికి ఉద్యోగాలు!



**కొత్తగూడెం సింగరేణి, (క్రైమ్ మిర్రర్):** ఉద్యోగం... ప్రతీ నిరుద్యోగి స్వప్నం! తగిన విద్యార్హతలు ఉన్నా, హైదరాబాద్ నగరంలో కంపెనీల చుట్టూ తిరిగినా ఉద్యోగం లభిస్తుందన్న హామీ ఉండదు. అలాంటి పరిస్థితుల్లో, పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల యువత ముంగిటకే హైదరాబాద్లోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి, వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కల్పిస్తోంది. నిరుద్యోగుల ముఖాలపై వెలుగులు నింపుతూ, సింగరేణి గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగ మేళాల రూపంలో ఒక బృహత్తర యజ్ఞాన్ని నిర్విరామంగా కొనసాగిస్తోంది. దాదాపు24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపింది. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పం... మెగా జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ ద్వారా కార్యరూపం దాల్చి విజయవంతంగా నడుస్తోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆలోచనలతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో గత ఆరు నెలల కాలంలో 7 పట్టణాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమాలలో 66,965 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా, వీరిలో 23,650 మందికి ఉద్యోగాలు లభించడం విశేషం. ఇంత భారీ ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించడం, పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడం బహుశా ఇదే ప్రథమం. ఏడవ తరగతి మొదలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు గల వారితో పాటు, టెక్నికల్, మెడికల్, పారామెడికల్ తదితర అన్ని విద్యార్హతలు గల వారికి ఇక్కడ తమ అర్హతలకు తగిన ఉద్యోగాన్ని ఎంచుకునే అవకాశం దక్కింది. హైదరాబాద్ ప్రాంతం నుండి ఒక్కొక్క జాబ్ మేళా కార్యక్రమంలో 100 నుండి 250 వరకు పలు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. మైకుల ద్వారా, పోస్టర్ల ద్వారా, కరపత్రాల ద్వారా, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడంతో ఈ జాబ్ మేళా కార్యక్రమాలు మారుమూల గ్రామాలు, పట్టణాల్లో ఉన్న యువతను విశేషంగా ఆకర్షించాయి. యువతీ యువకులు వేలాదిగా తరలి రావడంతో పట్టణ ప్రాంతాలు ఒక ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారని జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువత, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రశంసలు కురిపించారు.

# మిషన్ పరివర్తన నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నిర్మూలన లో భాగంగా మిషన్ పరివర్తన నషా ముక్తి భారత్ అభియాన్ సే నో టు డ్రగ్స్ - ఎస్ టూ డ్రీమ్స్ %ు% గోల్స్ కార్యక్రమం.మేడిపల్లి మోడల్ స్కూల్ మరియు రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. భారతదేశంలో డ్రగ్స్ మరియు ఆంటీ డ్రగ్స్ వ్యవస్థ విచ్చలవిడిగా కొనసాగుతుందని మరియు డ్రగ్స్ వినియోగం అక్రమ రవాణా పెద్ద ఎత్తున జరుగుతుందని,నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం సామాజిక న్యాయం మరియు సాధికారిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2020 ఆగస్టు 15న ప్రారంభించడం జరిగిందని, ఇందులో భాగంగానే పిల్లలకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం చికిత్స మరియు మాదకద్రవ్యాలను అలవాటు పడిన వారిని పునరావాస కల్పించడం, మాదక ద్రవ్యాల నియంత్రణ, వినియోగాన్ని నిషేధించడం అనే విషయాలపై అవగారికి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం మొదటి,రెండవ బహుమతులు ఇవ్వడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రాజెక్ట్ సీడీపీఓ మమత గారు, భాగ్య సువర్ణ ఐసిడిఎస్ సూపెర్వైసెస్, నరేష్



డిహెచ్ఈడబ్ల్యూ అకౌంటెంట్, మేడిపల్లి ప్రిన్సిపల్ నాగసుధారాణి ,ఇటిక్యాల ప్రిన్సిపల్ కె. సంతోష్ మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రేజర్వేషన్ బిల్లుకి బీ ఎస్ పి మద్దతు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర చలో ఇందిరా పార్క్ వాల్ పోస్టర్ విడుదల అనంతరం మీడియా సమావేశంలో మండల అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్ మాట్లాడుతూబి సి లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు సాధించేవరకు బహుజన సమాజ్ పార్టీ వదిలిపెట్టదని తెలియజేశారు. పార్లమెంట్ లో బిల్ ప్రవేశపెట్టి 9 వ షెడ్యూల్ లో చేర్చి బీసీలకు బీజేపీ న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ బిల్ పెట్టించాలని లేకపోతే బీజేపీ కాంగ్రెస్లను బొందపెడుతామని హెచ్చరించారు.నవంబర్ 1 తేదీన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడం కోసం రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రమ్ శేఖర్ అన్న ఆధ్వర్యంలో చేపట్టబోయే ధర్నాకి వేలాదిగా వచ్చి మన బలం ఏమిటో నిరూపించి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మెడలు వంచాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా




ఉపాధ్యక్షుడు గుండు కృష్ణ గౌడ్ బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి బి ఎస్ పి పార్టీ సీనియర్ నాయకులు మాస్క్ నరసింహ మండల నాయకులు ముప్పిడి నవీన్ బాలయ్య రమేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం



రహమత్ నగర్ బూత్ కోఆర్డినేటర్ గాదె శివ చౌదరి



**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని రహమత్ నగర్ బూత్ కోఆర్డినేటర్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఎన్నికలలో భాగంగా రహమత్ నగర్ డివిజన్ లో నవీన్ యాదవ్ కోసం రహమత్ నగర్ బూత్స్ కోఆర్డినేటర్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివా చౌదరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె శివ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, అభివృద్ధి, సంక్షేమాలు జనంలోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు మరవవద్దని, ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్లు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇంటింటి ప్రచారంలో బూత్ ఏజెంట్లకు, ఓటర్లకు యువ నాయకుడు శివ చౌదరి వివరించారు. ఓడిపోయే పార్టీలకు ఓట్లు వేసి ఓటు వృధా చేసుకోవద్దని, జూబ్లీహిల్స్ లో అభివృద్ధి జరగాలంటే, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ ను గెలిపించాలని శివ చౌదరి కోరారు.



# సత్తక్కపల్లి గ్రామంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** మెట్టుపల్లి మండలం సత్తక్కపల్లి గ్రామంలో పశువైద్య %ు% పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భోనగిరి నరేష్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ఆవులు, గేదెలు, 4 నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, టీకాలు వేయడం ద్వారా పశువులకు వ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది మరియు వాటి ఉత్పాదకతలో కూడా మెరుగుదల కలుగుతుందని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది .ఈ వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి. ఈ వ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని, ఈ టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం, గర్భ స్రావం వంటివి జరగవని,ఇట్లాంటి అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలి కుంటు నివారణ కార్యక్రమం ని వినియోగించుకొని వ్యాధి నిర్మూలనకు తోడ్పాడలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, గంగాధర్, రమాదేవి ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చిరంజన్, దిలీప్, మోహన్, పాడి రైతులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**బాన్సువాడ క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని బీర్కూర్ మండలం కిష్టాపూర్,చించోల్లి మరియు బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు గ్రామంలో అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని మంగళవారం పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి.బాన్సువాడ నియోజవర్గంలో రెండు రోజుల పాటు కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి డీఎస్ఓతో ఫోన్ లో మాట్లాడి..లారీలకోసం ఎదురు చూడకుండా తూకం వేసిన ధాన్యం బస్తాలను వెంట,వెంటనే ట్రాక్టర్లలో రైస్ మిల్లుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారురైస్ మిల్లర్లు సైతం రైస్ మిల్లు వద్ద వెంట వెంటనే ధాన్యం బస్తాలను దింపుకోవాలి అని రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ....వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని,రైతులు జాగ్రత్తగా ఉండాలని,తూకం వేసిన బస్తాలు,ధాన్యం రాశులపై పాలిథీన్ కవర్లను కప్పుకోని వరి ధాన్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైతం రైతులు ఇబ్బంది పడకుండ ట్రాక్టర్లలో ధాన్యాన్ని తరలించే విషయంలో గానీ,రైస్ మిల్లర్లతో మాట్లాడుతూ అండగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,సొసైటీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



# బాన్సువాడ పట్టణ సిఐని సన్మానించిన మైనారిటీ నాయకులు ఎండి.దావూద్



**బాన్సువాడ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ నూతన సీఐగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన తుల శ్రీధర్ ని మంగళవారం బాన్సువాడ పోలీస్ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ నాయకులు యండి.దావూద్.

# గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**కళాశాల ప్రిన్సిపల్ బీ.మాతేశ్వరి**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం యాదాద్రి జిల్లా సంస్కృతిక కళాజాత బృందం వారు స్థానిక పోలీసు వారి సహకారంతో మత్తు పదార్థాల వాడకం - వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు అనే అంశంపై కళాజాత బృందం వారు పాటలు మాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీ.మాతేశ్వరి మాట్లాడుతూ ఈ ఇంటర్మీడియట్ దశ ప్రమాదకరమైనదని అనుకరణ ఎక్కువగా ఉంటుందని ఈ సమయంలో గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకునే ప్రమాదం ఉంది కాబట్టి విద్యార్థులు అలాంటి వ్యసనాలకు గురికాకుండా ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని పెంచుకొని సాధించే దిశగా పయనించాలని అందుకు ముఖ్యమైన ఆయుధం చదువు అని అన్నారు. కళాశాల లైబ్రేరియన్ మంగ్య నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు అనవసరంగా విలాసాలకు పోయి మత్తుకు బానిసై చదువులోనూ, సమాజంలోనూ వెనుకబడి పోకూడదని బాగా కష్టపడి చదివి విజయాలను సాధించాలని అన్నారు. కళజాత బృందం వారి యొక్క పాటలు, మాటలతో విద్యార్థులకు మత్తుపదార్థ వల్ల కలిగే నష్టాలను స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకత బృందం తదితరులు పాల్గొన్నారు.





# శ్రీచైతన్యలో ఉపాధ్యాయుల ఆందోళన

**ప్రిన్సిపల్ వైఖరిని నిరసిస్తూ విధులు బాయ్‌కాట్**



**తుర్కయంజాల్, అక్టోబర్ 28:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీచైతన్య స్కూల్‌లో ఉపాధ్యాయులు ఆందోళనకు దిగారు. టీచర్లకు జీతాలు ఇవ్వకపోవడమే కాకుండా, వారిపట్ల ప్రిన్సిపల్ కర్కషంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. దీంతో ప్రిన్సిపల్ వైఖరిని నిరసిస్తూ మంగళవారం రోజున ఏకంగా స్కూల్‌ను బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయారు ఉపాధ్యాయులు. ఇదేమిటని ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా ఉపాధ్యాయులందరూ ఒకేసారి లీవ్ పెట్టి వెళ్లిపోయారని సమాధానమిచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేవంటూ గతంలో పలుమార్లు ఇదే పాఠశాలను విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. స్కూల్ బిల్డింగ్‌ను సైతం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించారన్న ఆరోపణలున్నాయి. చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్కూల్ ను యథావిధిగా నడిపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# మౌలిక సదుపాయాలు కల్పించండి



**తుర్కయంజాల్, అక్టోబర్ 28:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలోని బాలాజీనగర్ కాలనీలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కమిషనర్ అమరేందర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, కాలనీ కార్యదర్శి జొన్నాడ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డిని స్థానికులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ, అంతర్గత రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. వర్షం పడినప్పుడు రోడ్లపై నడవడానికి కూడా వీల్లేకుండా ఉందని బాధను వ్యక్తపరిచారు. వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోందని, ఖాళీ ప్లాట్లలో, రోడ్ల వెంబడి చెట్లు పెరిగిపోయాయని అన్నారు. దీంతో విష సర్పాలు ఇళ్ల మధ్యన తిరుగుతుండటంతో, స్థానికులు భయాందోళనలో జీవిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి బాలాజీనగర్ కాలనీలో వెంటనే మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. హుటాహుటిన డోజర్ సాయంతో చెట్లను తొలగిస్తామని వెల్లడించారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సత్యం గౌడ్, ఉపాధ్యక్షుడు పి.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కె.జంగయ్య, ట్రెజరర్ ఎం.మహేష్, సభ్యులు ఎ.మహేష్, దయానంద్ గౌడ్, నరేందర్ శర్మ, రాఘవ పంతులు, బురాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్పు విద్యార్థుల హక్కు..

**ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్పు వెంటనే అందజేయాలి**





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** స్కాలర్షిప్పు పేద విద్యార్థుల హక్కు అని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కచ్చితంగా విద్యార్థులకు స్కాలర్షిప్పు విడుదల చేయాలని ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు వెంటనే స్కాలర్షిప్పు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ .. విద్యారంగంలో మంచి మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని ఆరోపించారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో విద్యార్థుల స్కాలర్షిప్ కోసం 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, వారందరూ కూడా ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం సుమారు 8600 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని, విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలందరూ ఈ స్కాలర్షిప్ విషయంలో స్పందించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ యాదవ్, నగర సంయుక్త కార్యదర్శి హరి కృష్ణ, శివరాం, శ్రీకాంత్, మోహన్, కార్యకర్తలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అమరుల త్యాగం గొప్పది

**ఎస్సై జగన్**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 28(క్రైమ్ మిర్రర్):** అక్టోబర్ 21పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ఎస్సై జగన్,సిబ్బంది, విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎవరైతే సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి కుటుంబాలను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని కల్పించి వారికి అన్ని విధాలుగా పోలీస్ వ్యవస్థ తోడుగా ఉంటాదని అన్నారు.

# నిధుల మంజూరు పై హర్షం..



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని నాగూర్లగడ్డ తండా రోడ్ల అభివృద్ధి కొరకై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిధులు మంజూరు చేసినందుకు కేశంపేట గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెన్నం శ్రీధర్ రెడ్డి మంగళవారం వర్షం వ్యక్తంచేశారు. కేశంపేట గ్రామ పరిధిలో ఉన్నటువంటి నాగూర్ల గడ్డ తండ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బీటీ రోడ్డును మంజూరు చేయించారన్నారు. తాండ నుండి షాద్ నగర్ బీటీ రోడ్డు వరకు కోటి 47 లక్షల నిధులును మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## పోలీస్ సంస్కరణ దినోత్సవ సందర్భంగా 2 కె రన్ లో పాల్గొన్న ఎస్ ఐ

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో పోలీస్ సంస్కరణ దినోత్సవ సందర్భంగా స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలతో కలిసి అంబేద్కర్ చౌరస్తా నుండి లోతుకుంట వరకు 2 కె రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు నివాళు లు అర్పించారు.



# ఉద్యమ పోరాటాల వలనే ఎస్సీ వర్గీకరణ సాధించాం...!

**జగిత్యాల కోర్టు కు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు.**

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి. జిల్లా ప్రధాన న్యాయస్థాన కోర్టు కు ఎమ్మార్పీఎస్ నేతలు మంగళవారం హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన వస్తుందా సందర్భంగా జాతీయ రహదారు దిగ్బంధం చేయడంలో భాగంగా 2022 సం" ఆగస్టు 3 న కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్ రోడ్ వద్ద దిబ్బంధం చేశారు. మల్యాల పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఏ.2గా నక్క సతీష్, ఏ3 గా సురుగు శ్రీనివాస్, ఏ4,గా బొల్లె అనిల్ పై కేసు నమోదు అయ్యాయి. ఎమ్మార్పీఎస్ నాయకుల తరుపున న్యాయవాది బిరుదుల లక్ష్మణ్ తో జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ



వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని న్యాయబద్ధమైన మా పోరాటాన్ని వంచి వేయడానికి మాపై కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపే విధంగా ప్రయత్నించారని తెలిపారు.వెంటనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# మోడల్ స్కూల్ ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ ఎంపీడీవో

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోనీ మోడల్ స్కూల్,హాస్టల్, కాలేజీని, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఎంపీడీవో జలంధర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బందితో సహా సందర్శించి అక్కడి వసతులను అడిగి తెలుసుకున్నారు. ఆహారం నాణ్యత వంటగది తరగతి గదుల శుభ్రత నీటి డ్రైనేజ్ సమస్యల గురించి,ఫుడ్ కమిటీ స్టూడెంట్స్ తో మాట్లాడుతూ వాళ్లకు సమస్యలు ఏమైనా ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.తర్వాత వలిగొండలో ని ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. రోగుల సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు, మెడిసిన్ రిజిస్టర్స్ పరిశీలించారు, వర్షాకాలంలో వచ్చే సీజనల్ రోగాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి అని సూచించారు, యుపిఎస్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వం అందించే పథకాలు అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు.





# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

**ఎస్పీ రోహిత్ రాజు.**

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు**

**గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలి.**

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 28** ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పోలీసు అధికారులకు సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చైతన్యం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం




చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. .

# మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ-చిరంజీవి యాదవ్ దంపతులను సన్మానించిన యాదవ సంఘ నేతలు

యాదవ సదర్ సమ్మేళన అభినందపూర్వక సన్మానం

**చౌటుప్పల్, అక్టోబర్ 28(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ లో ఇటీవల నిర్వహించిన యాదవుల సదర్ సమ్మేళనంని, మండల యాదవ సంఘ నాయకుల సహకారంతో విజయవంతం చేసిన ఉత్సవ నిర్వాహకుడు పాక పద్మ-చిరంజీవి యాదవ్ దంపతులను యాదవ సంఘం నేతలు ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ సంఘం ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘ మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ సంఘ సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, నల్ల గణేష్ యాదవ్, మల్లన్న గుడి అధ్యక్షుడు ఆవుల యేసు యాదవ్,యాదవ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఎర్రసాని సతీష్ యాదవ్,యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి



గంగనబోయిన వెంకటేష్ యాదవ్, కదారి ఐలయ్య యాదవ్,గుండెబోయిన వేణు యాదవ్,ఎర్రసాని విజయ్ యాదవ్,ఎర్రగోని మల్లేష్ యాదవ్, వంటల రవి యాదవ్, మెండె మల్లేష్ యాదవ్, ఎర్ర సాని శేఖర్ యాదవ్, గజ్జి పాండు యాదవ్, ఆవుల మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలోని మార్కెట్ యార్డును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రైతులు తెచ్చిన ధాన్యానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండ మౌళిక వసతులు కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.తేమ శాతం మిషన్ సీజ్ చేసిన జిల్లా కలెక్టర్ మంగళవారం రామన్నపేట మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు ఎవ్వరు కూడా అధైర్యం చెందవద్దని వాతావరణం అనుకూలించే వరకు ధాన్యం చుట్టూ టార్పాలిన్లు,మడిగేలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షెడ్ మీద నుండి వర్షం నీరు కారడం వలన ధాన్యం కొట్టుకుపోతోందని రైతులు కోరడంతో వెంటనే డోర్ లు నిర్మించాలని మార్కెట్ యార్డు అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.మార్కెట్ యార్డు మొత్తం తిరిగి పరిశీలించారు.ధాన్యం కుప్పలు ఆరబోయడానికి కాంక్రీట్ సరిగా వేయక గుంతలుగా ఉన్నందున కాంక్రీట్ మధ్యలో గుంతలు పది ఖాళీగా ఉన్న ప్రదేశంలో మొరం పోసి లెవల్ చేయాలన్నారు.మార్కెట్ యార్డులో కరెంటు లో లెవల్ లైన్ ప్రమాదకరంగా ఉంది లారీలు వచ్చి పోయేందుకు ఇబ్బంది కలగకుండా వెంటనే లైన్ మార్చి పెద్దగా ఉన్న కొత్త పోల్ ఏర్పాటు



చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈకు ఆదేశాలు జారీ చేశారు.తేమ శాతం చూసే పాత మాయిచ్చేర్ మిషన్ లో తేమ శాతం ఎక్కువగా చూపించడంతో దానిని సీజ్ చేసి ఇంకో మాయిచ్చేర్ మిషన్ తెప్పించి చెక్ చేసి తేమ శాతం చెక్ చేసి ఉపయోగించాలన్నారు.మార్కెట్ లో ఉన్న ధాన్యం వెంటనే తేమ శాతం చెక్ చేసి వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.అకాల వర్షాలు పడుతున్నందున మిల్లర్లు కూడా రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ధాన్యం మిల్లులకు తరలించేందుకు కాంట్రాక్టర్ కి ఫోన్ చేసి 2 గంటల్లో రామన్నపేట మార్కెట్ యార్డు కి లారీ పంపించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ ముట్టడి

విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్

**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించ నున్న కలెక్టరేట్ల ముట్టడిని విజయ వంతం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి యశ్వంత్ కుమార్ పిలుపుని చ్చారు. బకాయిలు అందక విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు, అధ్యాప కులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 22 నెలలుగా బకాయిలు విడుదల చేయలేదని మండిపడ్డారు. ఈ పరిస్థి తుల్లో యాజమాన్యాలు, కళాశాలలను నడపలేని స్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి



పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కళాశాలల నిరవధిక బంద్ పాటిస్తామని కళాశాలల యాజమాన్యాలు ప్రకటిస్తే, రూ.600 కోట్లు దసరాకు విడుదల చేస్తామని హామీ ఇచ్చి, దీపావళి వెళ్లిపోయినా ఆ నిధుల విడుదల చేయలేదన్నారు. బకాయిలు విడుదల కోసం కలెక్టరేట్లను ముట్టడిస్తామని తెలిపారు.



# నామినేషన్ దాఖలు చేసిన -మాటేటి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ 2025 -28 కు 16 -11 -2025న జరగబోయే ఎన్నికలలో శ్రీ కురివెళ్ల ప్రవీణ్ కుమార్ %౨% గొడవర్తి శ్రీనివాసరావు ల ప్యానల్ నుండి సెంట్రల్ ఈసీ మెంబర్గా పోటీ చేస్తున్న మాటేటి కిరణ్ కుమార్ మంగళవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు . ఈ కార్యక్రమంలో కొప్పు నరేష్ , చిన్ని కృష్ణారావు , చెరుకూరి కృష్ణమూర్తి , గుర్రం ఉమామహేశ్వరరావు , గొడవర్తి నాగేశ్వరరావు , కాంతారావు , తూము లక్ష్మీనారాయణ , బాదే రవి , పొట్ల రామనాథం , వంగవీటి హరీష్ , నేరెళ్ల శేషగిరి , మేడపైన లింగయ్య వీరితోపాటు వారి కుటుంబ సభ్యులు మాటేటి రామారావు , మాటేటి నాగేశ్వరావు , మాటేటి రాకేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు .

# బుక్క సత్యనారాయణకు సాహితీ సేవ రత్న పురస్కారం



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం నగరం కు చెందిన ప్రముఖ కవి రచయిత బుక్క సత్యనారాయణ కు సాహితీ సేవ రత్న చిక్క రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాన్ని అందజేశారు.మంగళవారం హైదరాబాద్ త్యాగరాజ గానసభలో అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆ సంస్థ అధ్యక్షులు రవికుమార్ విశిష్ట అతిథి బింగి నరేందర్ గౌడ్ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు.

# దిల్ కుష్ నగర్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పూర్తి చేయిస్తా

బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, అక్టోబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలనగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ లో పెండింగ్లో ఉన్న పనులపై స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ని తన కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులు కలిసి వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిల్కుష్ నగర్ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్ హుస్సేన్, సభ్యులు ముక్తార్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి రేసులో నూతి సత్యనారాయణ గౌడ్

**కరుడ గట్టిన కాంగ్రెస్ నేతకు డిసిసి పదవి దక్కేనా...?**



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన నూతి సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి కరుడ గట్టిన కాంగ్రెస్ వాది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామం స్థానాల లక్ష్మీపురం కావటం భట్టి కి ప్రధాన అనుచరుడు కావడం కాంగ్రెస్ పార్టీలో 1985 నుండి కీలకంగా వివిధ బాధ్యతలలో పనిచేయటం తో ఈసారి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నూతి సత్యనారాయణ గౌడ్ కి అవకాశం దక్కుతుందని సమాచారం.

**కుటుంబ నేపథ్యం**

**నూతి సత్యనారాయణ గౌడ్**

తల్లి తండ్రులు నూతి అనంతరాములు అన్నపూర్ణమ్మ, (స్వతంత్ర సమరయోదులు) విధ్యాభ్యాసము 1 నుండి 4వ తరగతి వరకు స్నానాల లక్ష్మీపురం, వైరా మండలం, 5 నుండి 7వ తరగతి వరకు వైరా ప్రభుత్వపాఠశాల, 8,9 తరగతులు పూర్తి. అనంతరం హైదరాబాదు, ఇసామియా బజారు. ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి. ప్రభుత్వ జూనియర్ కళాశాల వైరా లో ఇంటర్ పూర్తి చేశారు. డిగ్రీ (బికాం) వరకు డా?అంభేద్కర్ కాలేజ్, చిక్కడ్పల్లి హైదరాబాద్. 1984లో పూర్తిచేయడం. కాలేజ్ స్టూడెంట్ లైఫ్ యూత్ కాంగ్రేస్ లీడర్ గా యాక్టివ్ పార్టిసిపేషన్ చేశారు. అనంతరం కాంగ్రేస్ పార్టీ రాజకీయాల్లో స్వగ్రామమైన వైరాలో పాల్గోనడం. అప్పటి సిపియం. పార్టీకి వ్యతిరేకంగా సోసైటి ఎన్నికల్లో (1986 సం౹ఎలో) నాయకత్వంలో ఇప్పటి జిల్లా కాంగ్రేస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రాసాద్ ని అధ్యక్షునిగా మరియు 13 మంది డైరెక్టర్లతో కాంగ్రేస్ పార్టీతరపున పోటీకి నిలపడం జరిగింది. ఆ క్రమములో కాంగ్రేస్ పార్టీ గెలుస్తుంది అని భావించిన సిపియం పార్టీవారు భీకరమైనటువంటి దాడి చేయటం దాదాపు 10 మంది తలలు పగలడం 5 మంది కాళ్లు విరగటం జరిగింది. కేసులు పెట్టారు. 1987 నవంబరు నెలలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా అకౌంటెంట్ గా నియమించబడి తమిళనాడు రాష్ట్రంలోని స్టేట్ ఫార్మ్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా చెన్నయ్ లో 3 సంవత్సరాల కాలం పనిచేశారు. అనంతరం 1990 లో కేరళాలోని అరాళం అనే ప్రాంతానికి ట్రాన్స్ఫర్ పొంది 2 ఏండ్లు పనిచేశారు. రాజీవ్ గాంధి హాత్య అనంతరం దేశంలోని రాజకీయ పరిణామాలకు ప్రభావితుడై 1992 లో ఉద్యోగానికి రాజీనామా చేశారు. తిరిగి వైరా రాజకీయాలల్లో కీలకమైన పాత్ర పోషించడం అప్పటి పిసిసి అధ్యక్షులు అర్న్ టార్చ్ (ఆర్ మల్లు టార్చ్ ఫర్



రూరల్ పూర్) అనే ఎన్జివో సంస్థను ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో స్థాపించి ఖమ్మం జిల్లాకు సెక్రెట్రీగా పనిచేసి ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు బ్లెడ్ డోనేషన్ క్యాంపులు హెల్త్ క్యాంపులు స్వాతంత్ర సమరయోదులుకు సన్మానాలు వృద్ధులకు వృద్దాప్య పెన్షన్లు ప్రభుత్వ పాఠశాలల్లో పలకలు పుస్తకాలు పంపిణి చలికాలంలో పేదలకు దుప్పట్ల పంపణి ప్రభుత్వ కార్యాలయాలల్లో మొక్కలు నాటడం గ్రామాలల్లో శాంతి యాత్రలు నిర్వహించడం వంటివి చేశారు. 1992 లో మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడిగా కాంగ్రేస్ బలోపేతానికి ఎన్నోకార్యక్రమాలు చేశారు. 1995 లో వైరా మేజర్ గ్రామ పంచాయితి వార్డ్ మెంబరుగా గేలుపొందారు. మల్లు భట్టి విక్రమార్క టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిచబడిన తరువాత వారు చేప్పట్టిన అనేక యాత్రలను కాంగ్రేస్ భలో పేత యాత్ర, రాష్ట్ర వ్యాప్త రైతు సంక్షేమ యాత్ర ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర, 2014 లో సైకిల్ యాత్ర, కరోనా సమయంలో రాష్ట్రంలోని ప్రభుత్వవైద్య శాలల్లో పరివేక్షణ యాత్ర, 2023 లో రాష్ట్ర వ్యాప్తంగా పీపుల్స్ మార్చ్ పేరుతో 3 వేల కిలో మీటర్లు 100 రోజులు మల్లు భట్టి విక్రమార్క చేసిన రాష్ట్ర వ్యాప్త పాదయాత్రలలో కో- ఆర్డినేటర్ గా పనిచేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి టిపిసిసి అధ్యక్షునిగా వారి కమిటిలో జనరల్ సెక్రెటరీగా పని చేశారు. రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షునిగా వారి కమిటిలో జనరల్ సెక్రెటరీగా పని చేశారు. మహేష్ గౌడ్ టిపిసిసి అధ్యక్షునిగా వారి కమిటిలో జనరల్ సెక్రెటరీగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ప్రస్తుతం భువనగిరి అసెంబ్లి ఇన్ చార్జ్ గా ఉన్నారు. గతంలో దుబ్బాక మునుగోడూ బై ఎలక్షన్స్ ఇన్ చార్జ్ గా పనిచేసియున్నారు. 2014, 2019, 2024 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలల్లో మదిర నియోజకవర్గం భోనకల్ మండలం ఇన్ చార్జీగా పనిచేశారు. నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన అనుభవం. డిప్యూటీ సీఎం భట్టి ప్రధాన అనుచరుడిగా ఉండటం బీసీ సామాజిక వర్గం నుండి పోటీలో ఉండటం అన్ని కలిసి వచ్చే అంశాలే కావటంతో దాదాపు ఆయనకి జిల్లా అధ్యక్ష పదవి దక్కి అవకాశం ఉందని సమాచారం.

# నాలుగవ రోజు కొనసాగిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** గాయత్రీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రఘువాపురం గ్రామం చింతకాని మండలం నందు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా రఘువాపురం గ్రామానికి చెందిన వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న చెత్తను తొలగించడం జరిగింది. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న బస్ స్టాప్ ను శుభ్రం చేయడం జరిగింది. ఈ స్టాప్ వద్ద వందనం, బస్వాపురం, లచుగూడెం గ్రామాలకు వెళ్లే దారుల్లో కేంద్రంగా ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా పీఓ జయప్రద మాట్లాడుతూ వాలంటీర్స్ చాలా చురుకుగా పనిచేస్తున్నారని, గ్రామములో ఇంకా ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి వాలంటీర్స్ ను టీమ్ లుగా చేసి సర్వే నిర్వహించడం కోసం అన్ని అంశాల పట్ల అవగాహన కలిగించే విధంగా ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు, కళాశాల ప్రిన్సిపాల్ కుతుంబాక సునీల్



కుమార్, డైరెక్టర్ కె. కుటుంబ రావు, కళాశాల %చీూా% ప్రోగ్రామ్ ఆఫీసర్ జయప్రద కళాశాల అధ్యాపకులు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

**పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షులు చంద్రారెడ్డి, విద్యుత్ ఏ.ఈ పీరు నాయక్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** బస్తీ లో తలెత్తుతున్న విద్యుత్ సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపడమే తన ధ్యేయం అని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. విద్యుత్ కోతలు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద కంచె నిర్మాణాలు ఏర్పాట్లు ఇతర సమస్యలను అధిగమించేందుకు గాను విద్యుత్ ఏ.ఈ పీరు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తి బాట కార్యక్రమంలో మంగళవారం పాపిరెడ్డి నగర్ బస్తీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి వారితో కలిసి బస్తీలో సమస్యలను వారికి వివరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఏ.ఈ హామీనిచ్చారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ బస్తీలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని బస్తీ వాసులకు సూచించారు. అదే విధంగా విద్యుత్ అధికారులు స్పెషల్ డ్రైవ్ పేరుతో సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రావడం పట్ల బస్తి వాసుల తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సలహా దారుడు మరేళ్ల శ్రీనివాస్, అర్. తిరుపతిరెడ్డి, ప్రభాకర్, కే లత, కె యాదగిరి, శరత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వీరాచారి, రాజు, వెంకటేష్, శ్రీనివాస్ మేస్త్రి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏవివి పురం కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా పెద్దింటి సింహాద్రి, జనరల్ సెక్రెటరీగా కలమట వెంకటరావు ఘనవిజయం

**శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల ఏవివి పురం కాలనీలో జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ స్థానిక ఎన్నికలలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పెద్దింటి సింహాద్రి, జనరల్ సెక్రటరీగా కలమట వెంకటరావు ఘనవిజయం సాధించారు. కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తిమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కాలనీ అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీగా గెలుపొంది జనసైనికులు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తిమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బొమ్మ రెడ్డి ప్రేమ్ కుమార్ వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో ప్రేమ కుమార్ మాట్లాడుతూ “ఈ విజయం కేవలం వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదు, ప్రజల విశ్వాసానికి ప్రతీక, ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయడం ద్వారా మాత్రమే మనం నిజమైన ప్రజా సేవకులమవుతాం” అని తెలిపారు. అనంతరం విజయం సాధించిన నేతలకు శాలువాలు తో సన్మానిస్తూ భవిష్యత్తులో మరింత బలంగా ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, జనసేన నాయకులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రతి విద్యార్థికి చదువుతోనే భవిష్యత్తు అనే సందేశం చేరేలా చేయాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.**

**అడ్మిషన్లు, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు అవసరం.**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 28 :** జిల్లాలో జూనియర్ కళాశాలల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై, కళాశాలల్లో చేరికలు, ఉత్తీర్ణత శాతం, అవసరమైన మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రిన్సిపాల్‌లు మరియు ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించగా, తరగతి గదులు, లీకేజీ నివారణ, విద్యుతీకరణ, త్రాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ పనులను పర్యవేక్షించాలన్నారు. విద్యుతీకరణ పనులు అన్ని డిజిటల్ తరగతుల నిర్వహణకు అనుగుణంగా చేయాలని సూచించారు. కళాశాలల్లో అడ్మిషన్లు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా అశ్వారావుపేట, చర్ల, పినపాక, దుమ్ముగూడెం కళాశాలల్లో చేరికలు తగ్గడానికి గల కారణాలను ప్రిన్సిపాల్‌లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల నాణ్యత, ఉచిత విద్యా వాతావరణం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, ఈ విషయాన్ని గ్రామస్థాయిలో విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలియజేసే బాధ్యత అందరి మీద ఉందన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు, సీసీ కోఆర్డినేటర్లు, ఏటీఎంలు, మహిళా సంఘాల సభ్యులు ద్వారా "చదువుతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుంది" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థికి చేరేలా చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.దకళాశాలల ప్రిన్సిపాల్‌లు విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు, పరీక్షా ఫలితాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌లు కళాశాలలకు బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సూచించగా, కలెక్టర్ బస్సు సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఆధారంగా కళాశాలలకు ర్యాంకులు ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రిన్సిపాల్ తమ కళాశాలను అన్ని విభాగాల్లో అభివృద్ధి దిశగా నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని ప్రతి కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలించి, తక్కువ ఫలితాలు నమోదైన కళాశాలల కారణాలను విశ్లేషించారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అన్ని జూనియర్ కళాశాలలో 15 రోజుల్లోగా యూడీసీ పోర్టల్, ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియలను పూర్తి చేయాలని, విద్యార్థుల ఆధార్ సవరణలు, నవీకరణల కోసం కళాశాలలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ లు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ మరియు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలతో ప్రజలకు ఒరిగేది ఏమిలేదు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి జనంబాట కార్యక్రమంలో పాల్గొనేందుకు మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ సందర్శించడానికి వెళ్తున్న సందర్భంలో బెంగుళూరు హైదరాబాద్ జాతీయ రహదారి షాద్‌నగర్ వద్ద రంగారెడ్డి జిల్లా జాగృతి నియోజకవర్గ ఇంచార్జ్ చీమల రమేశ్ కురుమ, ఆద్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోళ శ్రీనివాస్, మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తపా, రాష్ట్ర బిసి విభాగం ప్రధానకార్యధర్శి రాం కోటీ, రాష్ట్ర యంబిసి అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ, అందుగుల సత్యనారాయణ, ఉదయ బాను షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు మహేష్, కేశంపేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, కొత్తూరు కుమార్ మండల అధ్యక్షుడు వీరయ్య, చౌదర్ పల్లి మండల అధ్యక్షుడు అంజీ కురమ, పరూక్ నగర్ మండల అధ్యక్షుడు మల్లేశ్, నరేందర్ గోపు వర్ష జాగృతి శ్రేణులు, మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేఖర్లు అడిగిన ప్రశ్నలకు జవాబుగా తెలంగాణలో జరుగుతున్న జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల గెలుపు ఓటముల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమిలేదన్నారు జాగృతి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఈ యాత్రను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.

# జర్నలిస్టు సమాజానికి విరహత్ అలీ బహిరంగ క్షమాపణలు చెప్పాలంటు టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఓ జర్నలిస్ట్ సంఘం నాయకులు విరహత్ అలీ జర్నలిస్ట్ సమాజానికి క్షమాపణలు చెప్పాలని టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాందాస్ అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల నేపథ్యంలో టీఎస్యుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ జర్నలిస్టులను ఉద్దేశించి విష సర్పాలు, కుట్రలు, బుడ్డ సంఘాలు, బుడార్ ఖాన్లు, కాళ్లలోకి దూరడం వంటి అభ్యంతరకర వ్యాఖ్యలు దురదృష్టకరమని, ఆయన వైఖరిని జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు సోషల్ మీడియాలో నిరసన వ్యక్తం చేస్తున్నా ఇప్పటివరకు విరహత్ అలీ కానీ ఆ సంఘం పెద్దలు స్పందించకపోవడం బాధాకరమని, విరహత్ అలీ తన వ్యాఖ్యలపై జర్నలిస్టులకు భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ డిమాండ్ చేయడం జరిగింది.




# అగ్ని ప్రమాదం నివారణ డ్రిల్ తెలిపిన డివిజన్ ఫైర్ ఆఫీసర్ డి శ్రీనివాస్.

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 28 :** భద్రాచలం డివిజన్ ఫైర్ ఆఫీసర్ డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక రాధా హాస్పిటల్ లో అగ్ని ప్రమాదాలు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వాటి గురించి హాస్పిటల్స్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ సిలిండర్ ని ఎలా వినియోగించాలి తర్వాత పేషెంట్లను బిల్డింగ్ లోపల నుండి బయటికి సురక్షితంగా ఎలా తీసుకురావాలో మరియు అగ్ని ప్రమాదం ఎలా నివారించాలో ప్రతిదీ క్షుణ్ణంగా వివరించి ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సీఈవో డాక్టర్ కే అలీనా శాంతి, ఎండి ఎస్ రాజేష్, కే అబ్రహం మరియు డాక్టర్ ఎం సాయి మోహన్ యాదవ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్ తిరిగి ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ తాసిల్దార్ కు వినతి**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 28(క్రైమ్ మిర్రర్)::** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్ర%శీ%లో ఆదార్ సెంటర్ లేక పోవటం వలన ఆవాస గ్రామలతో పాటు 31 గ్రామ పంచాయితిలు, నారాయణపురం ప్రజలు ఇంతకు ముందు ఆధార్ సెంటర్ ఉండి ఇప్పుడు ఆదార్ సెంటర్ లేదని తెలిసి ఇబ్బంది పడుతున్నారు . చుట్టు ప్రక్కల మండలాలకు పోతున్నరు.మునుగోడు, చౌటుప్పల్ కు వెళ్లిన ఆధార్ సెంటర్లో పని కావడం లేదు. దీనితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా చిన్నపిల్లలకు ఆదార్ ఫోటోలు దింపలన్న, సవరణలు చెయ్యలన్న, చేతి వేలు ముద్రలు,కండ్ల, ఏది కావాలన్నా ఆధార్ సెంటర్ అవసరం ఉన్నది, కావున ఆదార్ సెంటర్ మంజూరు చేయించాలని కోరారు. నారాయణపురం పిహెచ్సి వైద్యులు సమయపాలన పాటించేలా చూడాలని గిరిజన ప్రాంతాలు కొండ ప్రాంతాలు నివసించే ప్రజలు ఎక్కువ ఉన్నందున నిత్యవసర సమస్య అయినా వైద్యము అందించి ఇక్కడ ప్రజలను ఆదుకునే విధంగా తగు చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండీ అగ్బర్ అలీ, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, అంతటి స్వామి గౌడ్ వలిగొండ మాధవులు తదితరులు పాల్గొన్నారు.

